క్లుప్తంగా

అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలి



ఇందల్వాయి: రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. రుణమాఫీ పథకానికి విధివిధానాలు సరిగా లేకపోవడంతో అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలన్నారు. ఈమేరకు వారు బుధవారం మండలకేంద్రంలో తహసీల్దార్ వెంకట్‌రావుకు వినతిపత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ.. ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం విడతల వారీగా చేస్తూ రైతులను అయోమయానికి గురి చేస్తుందన్నారు. వివిధ కారణాలతో అర్హులైన రైతులు రుణమాఫీ పొందలేకపోతున్నారన్నారు. అధికారులు వారి వివరాలు సేకరించి వెంటనే రుణమాఫీ చేయాలని, ప్రతీ మండలంలో రుణమాఫీ సహాయక కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. మండల అధ్యక్షుడు నాయిడి రాజన్న, ఉపాధ్యక్షుడు కన్నె చిన్ను, శ్రావణ్, మఠంల శేఖర్, సక్కి నారాయణ, సక్కి శ్రీనివాస్, జగత్ సింగ్ తదితరులు ఉన్నారు.

మధ్య తరగతిని విస్మరించారు



నిజామాబాద్‌నాగారం: కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన బడ్జెట్ కార్పొరేట్లకు, ధనవంతులకు అనుకూలంగా ఉందని, మధ్య తరగతిని పూర్తిగా విస్మరించిందని ఇన్సూరెన్స్ ఉద్యోగుల సంఘం జాతీయ నాయకుడు కెవిఎస్ఎన్ రాజు అన్నారు. నగరంలోని మల్లు స్వరాజ్యం ట్రస్ట్ భవనంలో బుధవారం 'కేంద్ర బడ్జెట్–మధ్యతరగతిపై ప్రభావం' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. ఆదాయపు పన్ను చెల్లించే వారి సంఖ్య పెరుగుతూ దేశ ఆర్థికంలో 19 శాతం వాటా ఉందని, అదే పరిస్థితుల్లో కార్పొరేట్లు చెల్లించే పన్ను 17శాతం వాటా ఉందన్నారు. అలాగే బడ్జెట్‌లో రైతులకు, కార్మికులకు మొండి చేయి చూపించారన్నారు. స్కీం వర్కర్ల ఊసే లేదని, పెన్షన్లను పెంచలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులు ఈవీఎల్ నారాయణ, నాయకులు శ్రీధర్, శిర్ప హనుమాండ్లు, మధుసూదన్, హుస్సేన్, రామ్మోహన్‌రావు, ప్రసాద్ రావు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ



మోపాల్(నిజామాబాద్‌రూరల్): నగరశివారులోని బోర్గాం(పి) జెడ్పీహెచ్ఎస్‌లో బుధవారం నాంచారి ఉషారాణి జ్ఞాపకార్థం నాంచారి నితిన్ రూ.40వేల విలువైన నోట్‌బుక్స్‌ను విద్యార్థులకు పంపిణీ చేశారు. హెచ్ఎం శంకర్, ఉపాధ్యాయులు సుషారాణి, నాంచారి లక్ష్మణ్, మురళీధర్, ఉమేష్ పాల్గొన్నారు. అలాగే తాడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శ్రీరామ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 22 మంది విద్యార్థులకు నోట్‌బుక్కులు, ఇతర సామగ్రి పంపిణీ చేశారు. సంస్థ ప్రతినిధి రామ్మోహన్, బాల శేఖర్, అమర్, రాజశేఖర్, టీఎస్ వ్యాస్ పాల్గొన్నారు.




కార్మికులకు రెయిన్ కోట్లు..



ఇందల్వాయి: మండలంలోని సిర్నాపల్లి గ్రామంలో బుధవారం జీపీ కార్మికులకు రెయిన్ కోట్లను ఎంపీడీవో అనంత్‌రావు అందజేశారు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేశారు. జీపీ అధికారి ఏఈ దీప్‌సింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



డిచ్‌పల్లి: మండలంలోని డిచ్‌పల్లి ఖిల్లా గ్రామానికి చెందిన నారం లక్ష్మి (76) బుధవారం అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబానికి బుధవారం అదే గ్రామానికి చెందిన డిచ్‌పల్లి గల్ఫ్ సంఘం సభ్యులు రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. సంఘ సభ్యులు ఒడ్డెం తులసీదాస్, జలగడుగుల అశోక్, బాజన్న, సందీప్, నరేష్, సుమన్, భూమయ్య, చిట్టి పాల్గొన్నారు.

బడి ఆవరణ అధ్వానం

అస్తవ్యస్తంగా డ్రెయినేజీ వ్యవస్థ
- ఖాళీ స్థలాల్లో నిలుస్తున్న మురుగునీరు
- దాస్‌నగర్ బీసీ, ఎస్సీ బాలికల రెసిడెన్షియల్ విద్యాలయాల దుస్థితి
- పట్టించుకోని అధికారులు



దాస్‌నగర్ గురుకుల ఆవరణలో నిలిచిన మురుగునీరు

సుభాష్‌నగర్ /మాక్లూర్: నగర శివారులోని దాస్‌నగర్‌లో మహాత్మా జ్యోతిబా పూలే బీసీ బాలికల గురుకుల, సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలల ఆవరణ అధ్వానంగా మారింది. ఆయా బడుల్లో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో పరిసరాలు దుర్గంధంగా మారుతున్నాయి. దీంతో నిత్యం విద్యార్థులు, సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయినా అధికారులెవరూ పట్టించుకోవడం లేదు.

అద్దె భవనంలో కొనసాగుతున్నా..

ఓ బహుళ భవనాల సముదాయంలో అద్దె ప్రాతిపదికన మహాత్మా జ్యోతిబా పూలే బీసీ బాలికల గురుకుల, సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలు కొనసాగుతున్నాయి. కానీ భవన సముదాయంలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో వంట, మూత్రశాలలు, మరుగుదొడ్లలో వినియోగిస్తున్న నీరంతా పరిసరాల్లోనే నిల్వ ఉంటుంది. నాలుగు నెలలుగా భవన యజమానికి విన్నవిస్తున్నా.. పట్టించుకోవడం లేదు. రెండు పాఠశాలల్లో కలిపి సుమారు వెయ్యిమందికిపైగా విద్యార్థినులు ఇక్కడ విద్యనభ్యసిస్తున్నారు. ఆ భవన సముదాయం చుట్టూ వెంచర్లు వెలిశాయి. దీంతో డ్రెయినేజీ ఔట్ లెట్ సరిగ్గా లేకపోవడంతో నీరంతా పరిసరాల్లోని గుంతల్లోకి చేరుతోంది. ఈక్రమంలో దోమలు, ఈగలు విజృంభించడంతో విద్యార్థినులు తరచూ అనారోగ్యం బారిన పడుతున్నారు. గురుకులాల్లో డ్రెయినేజీ వ్యవస్థపై పర్యావరణవేత్త డాక్టర్ సుధీర్‌సింగ్‌కు ఫిర్యాదులు రావడంతో ఇటీవల ఆయన సందర్శించారు. సమస్యను సంబంధిత అధికారులు, మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. యజమాని స్పందించి భవన సముదాయానికి డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపర్చాలని డిమాండ్‌చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.





పాఠశాల ఆవరణలో అపరిశుభ్రంగా మారిన పరిసరాలు

అధికారుల దృష్టికి తీసుకెళ్లాం

సమస్యను ఉన్నత అధికారి దృష్టికి తీసుకెళ్లాం. త్వరలో పరిష్కారం అవుతుంది. మురికి నీరు తమ పరిధిలోనికి రావద్దని సమీప వెంచర్ల యజమానులు చెప్పారు. అప్పటి నుంచి ఆ నీరు నిల్వకై ప్రత్యేక సంపు నిర్మించాం. ప్రస్తుతం మురికి నీరుపై దోమలు, ఈగలు వాలకుండా ప్రతి రోజు ఆయిల్ బాల్స్ వేయిస్తున్నాను. – స్వప్న, ప్రిన్సిపాల్ మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాల, దాస్‌నగర్

గుంతల చింత తీరేదెన్నడో?



దుబ్బ కృష్ణ మందిరం నుంచి బైపాస్‌కు వెళ్లే రహదారిపై గుంతలు

నగరంలోని దుబ్బ కృష్ణ మందిరం నుంచి బైపాస్‌కు వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. అడుగడుగున గుంతలతోపాటు వర్షపునీరు, మురికినీరు నిలుస్తుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈక్రమంలో బుధవారం సదరు ఫొటోలను స్థానికుడు అశోక్ 'సాక్షి' దృష్టికి తీసుకువచ్చారు. రోడ్డంతా బురదమయంగా మారడంతో రాకపోకలకు అవస్థలు పడాల్సివస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి రోడ్డుపై గుంతలను పూడ్చి, తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

–సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్





ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు

బోధన్‌టౌన్(బోధన్): బోధన్ పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా వాహనదారులు నిబంధనలు పాటించాలని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్ హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని తల్లిదండ్రులకు సూచించారు. త్రిబుల్ రైడింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, మైనర్ల డ్రైవింగ్ లాంటి ఘటనల్లో 22 కేసులు నమోదు చేశామని పేర్కొన్నారు.

మన్ననలు పొందేలా పనిచేయాలి





సిరికొండలో బదిలీ అయిన ఉద్యోగులను సన్మానిస్తున్న అధికారులు.. ఇందల్వాయిలో..

సిరికొండ: ప్రభుత్వ ఉద్యోగులు ప్రజల మన్ననలు పొందేలా పనిచేయాలని మండల ప్రత్యేకాధికారి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి నాగోరావు సూచించారు. మండలం నుంచి బదిలీ అయిన ఉద్యోగులకు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో వీడ్కోలు సన్మాన సమావేశం నిర్వహించారు. బదిలీ అయిన ఇన్‌చార్జి ఎంపీడీవో లక్ష్మీప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, సీనియర్ అసిస్టెంట్ నారాయణరెడ్డి, టైపిస్ట్ చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శులు శివకుమార్, శ్రీనివాస్, రమేష్, గంగాధర్, అటెండర్ మోహినొద్దీన్‌లను ఘనంగా సన్మానించారు. ఆయన బదిలీ ఉద్యోగుల సేవలను కొనియాడారు. ఎంపీడీవో తారాచంద్, సూపరింటెండెంట్ లక్ష్మీపతి, ఏఈ హర్షద్, జూనియర్ అసిస్టెంట్ భాస్కర్, ఏపీవో రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఇందల్వాయి అటవీశాఖలో..

ఇందల్వాయి: ఇందల్వాయి అటవీశాఖ కార్యాలయంలో పలువురు అధికారులు బుధవారం బదిలీ అయినట్లు రేంజ్ అధికారి రవిమోహన్ భట్ తెలిపారు. డిప్యూటీ రేంజ్ అధికారి ఆసిఫోద్దిన్– హైదరాబాద్ విజిలెన్స్‌కి, యానంపల్లి సెక్షన్ అధికారి బాపురావు– కమ్మర్‌పల్లి రేంజ్‌కి, సుబ్బారావు–కొడిమ్యాల రేంజ్‌కి, అన్సాన్‌పల్లి సెక్షన్ అధికారి ఆనంద్–కడెం రేంజ్‌కి, వీరితో పాటు బీట్ అధికారులు పవన్ కుమార్, వినోద్, హైందవరాణి, శిరీష, శ్రీకాంత్‌లు బదిలీ అయినట్లు తెలిపారు. వారిని కార్యాలయంలో ఆయన సన్మానించారు.



మోపాల్‌లో..

మోపాల్ మండలంలో..

మోపాల్: మండలంలోని ముదక్‌పల్లి సెక్షన్ అధికారి సాయికృష్ణ, బీట్ అధికారులు ప్రగత్, ప్రసాద్, సునీత, వాస్లాన్ బదిలీపై వెళ్లడంతో బుధవారం వారిని నిజామాబాద్ సౌత్ రేంజ్ కార్యాలయంలో సన్మానించారు. సౌత్ రేంజ్ సెక్షన్, బీట్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో సౌకర్యాలు కల్పించండి

ఖలీల్‌వాడి: ప్రభుత్వ ఆస్పత్రుల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని టీడీపీ నిజామాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు దేగాం యాదగౌడ్ డిమాండ్ చేశారు. స్థానికంగా ఉండే ఎమ్మెల్యేలు ప్రతి ఒక్కరూ తమ నియోజకవర్గాలలో ఉండే ప్రతి ప్రభుత్వ హాస్పిటల్‌ను సందర్శించి సౌకర్యాల గురించి ఆరా తీయాలన్నారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి సంవత్సరం ఆస్పత్రులకు కోట్ల రూపాయలు నిధులు వస్తున్నా.. అభివృద్ధి కావడంలేదని, నిధులు ఏమవుతున్నాయని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆస్పత్రుల్లో సేవలను మెరుగుపర్చాలన్నారు. నాయకులు అంబిక సత్యనారాయణ, శంకర్, రాజు, స్వామి, రాజేశ్వర్ ఉన్నారు.



మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

కార్మికుల సమ్మె వాయిదా

ఖలీల్‌వాడి: తమ సమస్యల పరిష్కారం కోసం తలపెట్టిన సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు లిఫ్ట్ ఇరిగేషన్ కార్మికులు తెలిపారు. నగరంలోని జిల్లా లేబర్ ఆఫీసర్ కార్యాలయంలో బుధవారం ఇరిగేషన్ అధికారులు, కాంట్రాక్టర్, యూనియన్ మధ్య చర్చలు జరిగాయి. రెండు రోజుల్లో రెండు నెలల వేతనాలను చెల్లించడంతో పాటు సమ్మె కాలపు వేతనాన్ని చెల్లించాలని ఒప్పందం కుదిరింది. దీంతో సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేసి విధుల్లో చేరాలని, మూడు నెలల వేతనాల కోసం భవిష్యత్‌లో తీసుకునే నిర్ణయం మేరకు పోరాటాన్ని కొనసాగించాలని కార్మికులు తెలిపారు. వచ్చే నెల 13న చర్చలకు నిర్ణయించడం జరిగిందని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు తెలిపారు. ఇరిగేషన్ అధికారులు ఈఈ రాజ్ కుమార్, రాజేష్, రమేష్ బాబు, గణేష్, కార్తీక్, సందీప్, బుచ్చన్న ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

డీఆర్‌సీ సెంటర్ తనిఖీ



నిజామాబాద్‌నాగారం: నగరంలోని డీఆర్‌సీ సెంటర్‌ను బుధవారం మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రాజేంద్రకుమార్ తనిఖీ చేశారు. సెంటర్‌లో కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేస్తుండటంతో ఆయన ఆపరేషన్ల తీరును పరిశీలించారు. నిత్యం ఆపరేషన్లు జరగాలని సిబ్బందికి సూచించారు. సెంటర్‌ఇన్‌చార్జి ప్రభుదాస్, సిబ్బంది ఉన్నారు.

రైళ్లు పునఃప్రారంభించాలి

వేల్పూర్: ముంబై నుంచి కరీంనగర్‌కు నడిచే ఎక్స్‌ప్రెస్ రైలును, నిజామాబాద్, కరీంనగర్ మధ్య ఎక్స్‌ప్రెస్ రైలును పునఃప్రారంభించాలని ముంబై తెలంగాణ బహుజన ఫోరం(ఎంటీబీఎఫ్) ప్రతినిధులు మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు బుధవారం ఢిల్లీలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అజంతా ఎక్స్‌ప్రెస్‌ను ముంబాయి వరకు పొడిగించాలని, పన్వెల్, రాజ్యరాణి ఎక్స్‌ప్రెస్‌లను కరీంనగర్ వరకు పొడిగిస్తూ నిజామాబాద్, ఆర్మూర్, మోర్తాడ్, మెట్‌పల్లి, కోరుట్ల, లింగంపేట్, జగిత్యాల్, గంగాధర వద్ద హాల్ట్ ఏర్పాటు చేయాలని విన్నవించారు.

అక్రమ వెంచర్లపై చర్యలేవీ?

- నిజామాబాద్ నగరంలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న వైనం
- నిబంధనలకు విరుద్ధంగా ప్లాట్ల అమ్మకాలు
- పర్యవేక్షించని అధికారులు



నిజామాబాద్‌నాగారం: నగరంలో అక్రమ వెంచర్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. నగరం చుట్టుపక్కల విస్తరించడంతో కొంతమంది రియాల్టర్లు రైతుల వద్ద భూములు కొనుగోలు చేసి మరీ అక్రమ లే–అవుట్‌లు తయారు చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో నిర్వాహకులు నిబంధనలు పాటించకుండా ఇష్టారీతిన ప్లాట్లు ఏర్పాటు చేస్తున్నారు. అమాయకులకు అమ్మేసి దండుకునే పనిలో నిమగ్నమవుతున్నారు.

గేటెడ్ కమ్యూనిటీ అంటూ ప్రచారం..

వెంచర్ల నిర్వాహకులు మున్సిపల్ అనుమతులు తీసుకోకుండానే రైతుల వద్ద తక్కువ ధరకే భూములు కొనేసి, ప్లాట్లుగా మారుస్తున్నారు. గేటెడ్ కమ్యూనిటీ అంటు ప్రచారం చేసి, అక్రమంగా అమ్మకాలు చేపడుతున్నారు. నగరంలోని బోధన్ రోడ్‌లో ఎస్ఎన్ ఫంక్షన్‌హాల్ పక్కన మూడు ఎకరాల స్థలంలో ఎలాంటి అనుమతులు లేకుండానే అక్రమంగా వెంచర్ ఏర్పాటు చేసి, రోడ్లు వేశారు. ఇందులో సుమారు 30కిపైగా ప్లాట్లు చేశారు. గుట్టుచప్పుడు కాకుండా బ్రోచర్లు తయారు చేసి ఒక్కో ప్లాట్‌ను రూ. 40వేల గజం చొప్పున అమ్ముతూ అందిన కాడికి దండుకుంటున్నారు. ఇందులో 10శాతం భూమిని మున్సిపాలిటీకి కేటాయించాలన్న నిబంధనలను సైతం గాలికి వదిలేశారు. నగర శివారుల్లో గజం రూ. 10వేల నుంచి రూ. 20వేల వరకు నడుస్తుంది. దీంతో పంట పొలాలు సైతం వెంచర్లుగా మారుతున్నాయి. ఏళ్ల తరబడిగా ముబారక్‌నగర్, మానిక్‌బండార్, గూపన్‌పల్లి, చంద్రశేఖర్‌కాలనీ, అర్సపల్లి, బోధన్‌రోడ్, పాంగ్రా, బోర్గాం, నాగారం, న్యాల్‌కల్‌రోడ్, తదితర ప్రాంతాల్లో అక్రమ లే–అవుట్లకు కొదువ లేకుండా పోయింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నగరంలోని అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

కమిషనర్‌కు ఫిర్యాదు చేశా..

మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా నగరంలో అక్రమ లే–అవుట్ నిర్మాణం చేస్తున్నారని మున్సిపల్ కమిషనర్ మంద మకరందుకు ఇటీవల ఫిర్యాదు చేశా. నిర్వాహకులు గ్రేటెడ్ కమ్యూనిటీ పేరుతో బ్రోచర్ తయారు చేసి, గజం విలువ రూ. 40వేలకు పైగా చెప్పి మరీ అమ్మకాలు చేస్తున్నారు. బల్దియాకు కనీసం 10శాతం భూమి కెటాయించాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదు. కమిషనర్ ప్రత్యేక దృష్టిసారిస్తే అక్రమ వెంచర్ల లెక్కలు బయటకు వస్తాయి.

–సయ్యద్ ఖైసర్, కాంగ్రెస్ మైనారిటీ నాయకుడు

సమాచారం..

నేడు నగరంలో కరెంట్ కోత

నిజామాబాద్‌నాగారం: నగరంలో విద్యుత్ మరమ్మతుల కారణంగా గురువారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండనున్నట్లు టౌన్–2 ఏడీఈ తోట రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. నేడు ఉదయం దుబ్బ సెక్షన్ పరిధిలోని 11కేవీ రైతు బజార్ 1 ఫీడర్ ఏబీ స్విచ్ మార్చనున్నట్లు తెలిపారు. దీంతో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు న్యూ ఎన్జీవోస్ కాలనీ, గౌతమ్‌నగర్ ఆటోస్టాండ్, జన్మభూమి ఏరియా రోడ్డు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. అలాగే మధ్యాహ్నం 11కేవీ గిరిరాజ్ కాలేజ్ ఫీడర్‌లో ఏబీ స్విచ్ అమర్చనున్నట్లు తెలిపారు. దీంతో మధ్యాహ్నం 3గంటల నుంచి 5.30 గంటల వరకు గౌతమ్ నగర్, పెద్దమ్మ టెంపుల్, జీజీ కాలేజ్, జన్మభూమి రోడ్, ఫోర్త్ ఎన్జీవో కాలనీ, అరుంధతి నగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుందన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	160
		లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	72,300	వెండి (కిలో)	88,000
22 క్యారెట్స్	66,692		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	30	50	గాజరుగడ్డ	35	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	50	75	దోసకాయ	20	40
దొండకాయ	30	50	ఆలుగడ్డ	30	50
బీర్నీసుకాయ	70	100	గోబిగడ్డ	20	40
కాకరకాయ	40	60	గోబిపువ్వు	30	50
వంకాయ	40	60	బీట్‌రూట్	40	60
పాలకూర	60	80	కరివేపాకు	40	60
మెంతికూర	60	80	చామగడ్డ	40	60
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	40	60
పుదీనా	60	90	చిక్కుడుకాయ	50	80
క్యాప్సికం	50	75			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	రాయన్(తెలుగు) - 1.55 1.35 4.50 10.35, కల్కి-2898 2డీ (తెలుగు) - 10.40, శివంభజే (తెలుగు)-7.45
స్క్రీన్-2	శివంభజే (తెలుగు) - 11.00, 4.50, 10.35, కల్కి 2898 2డీ (తెలుగు) - 1.35, 7.20, డెడ్‌పూల్-3డీ(తెలుగు) - 1.40, 7.30
స్క్రీన్-3	డెడ్‌పూల్ - 3డీ (తెలుగు) - 11.05, 1.45, 7.45, కల్కి-2898 2డీ (తెలుగు) - 4.20, 10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	డెడ్‌పూల్-3డీ(తెలుగు)-10.15, 1.15 డెడ్‌పూల్-3డీ(ఇంగ్లీష్)-4.15,7.15, 10.15
స్క్రీన్-2	కల్కి 2898 ఏడీ (3డి తెలుగు)- 11.20 6.15, రాయన్(తెలుగు)- 3.05 10.00
స్క్రీన్-3	శివం భజే (తెలుగు) - 11.30, 2.15, 5.00, 7.45, 10.30, పురుషోత్తముడు (తెలుగు)- 10.20
స్క్రీన్-4	రామ్ ఎన్ఆర్ఐ(తెలుగు)-10.10 గల్లీ గ్యాంగ్‌స్టార్స్(తెలుగు)- 1.00 ట్విస్టర్స్(ఇంగ్లీష్)-4.20 రాయన్(తెలుగు)- 7.10 పురుషోత్తముడు(తెలుగు)-10.20
దేవి	రాయన్ (తెలుగు)
నటరాజ్	డెడ్‌పూల్ (తెలుగు)
విజయ్	కల్కి-2898 ఏడీ(తెలుగు)

పీడీఎస్‌యూ, పీవైఎల్ నాయకుల అరెస్టు

నిజామాబాద్‌అర్బన్: విద్యారంగ సమస్యల పరిష్కరించాలని, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ, పీవైఎల్ రాష్ట్ర కమిటీ బుధవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా నాయకులు జన్నారపు రాజేశ్వర్, వనమాల సత్యం, కార్తీక్, ప్రిన్స్, భాస్కర్, రవీందర్, సాయినాథ్, రవీందర్, అక్షయ్ పాల్గొనగా వారిని పోలీసులు అసెంబ్లి వద్ద అరెస్టు చేశారు. అనంతరం వారిని షా ఇనాయత్ గంజ్ పోలీస్ స్టేషన్‌కి తరలించారు.

17న యువ కళోత్సవ్

నిజామాబాద్‌అర్బన్: నిజామాబాద్ డిస్ట్రిక్ట్ డ్యాన్స్ అసోసియేషన్, తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 17న యువ కళోత్సవ్ -2024 (జిల్లాస్థాయి సాంస్కృతిక కార్యక్రమం) నిర్వహించనున్నట్లు ట్రస్మ జిల్లా అధ్యక్షుడు నిత్యనందం తెలిపారు. ఈమేరకు బుధవారం నగరంలో కార్యక్రమ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. డిస్ట్రిక్ట్ డ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తోగటి ఆనంద్ బాబు, సంస్థ కార్యదర్శి తోట సతీష్, గౌరవ సలహాదారులు మద్దుకూరి సాయిబాబు, పసునూరి వినయ్ కుమార్, ఉపాధ్యక్షుడు తోట ప్రశాంత్, సిద్దు, చందు, అంకుష్, రఘు, శ్రీకాంత్ పాల్గొన్నారు.